రాజమహేంద్రవరం,ఆగస్టు-30:గ్రామ-వార్డు సచివాలయం ఉద్యోగుల నియామకానికి సంబంధించి పరీక్షల ఏర్పాట్లు అన్ని పూర్తి చేయడం జరిగిందని రాజమహేంద్రవరం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుమిత్ కుమార్ గాంధీ అన్నారు.శుక్రవారం స్థానిక శ్రీ వేంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో పరీక్షల కు సంబందించి రూటు అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజమహేంద్రవరం నగరంలో 59 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.వీటికిసంబంధించిన 15 మంది రూటు అధికారులను నియమించట జరిగిందని రాజమహేంద్రవరం రూరల్ మండలం పరిధిలో 25 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందిని వీటికొఆకు 6 మంది రూటు అధికారులును నియమించడం జరిగిందిని తెలిపారు.పరీక్ష పేపర్లు కకినాడ నుండి ఆగస్టు 31 వ తేదీన రూటు అధికారులు తీసుకురావాలని వాటిని రాజమహేంద్రవరం మున్సిపాల్ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన రెండు స్ట్రాంగ్ రూములలో భద్రపర్చటం జరుగుతుందని ఆయన తెలిపారు.సెప్టెంబర్ 1 వ తేదీ ఉదయం రూటు అధికారులు కేటాయెంచలని కేంద్రాలకు ఆ పపేర్లును అందించా వలసి ఉంటుందని తెలిపారు.పరీక్ష ఆదివారం ఉదయం 10 గం"నుండి 12.30 గం"వరకు ఉంటుందని రెండోవ పేపర్ మధ్యాహ్నం 2 గం"నుండి 4.30 గం"నిర్వహించటం జరుగుతుందని తెలిపారు.ఏదైన సమాచారం కొరకు హెల్ప్ లైన్ ను సంప్రదించ వచ్చునని అన్నారు.(08832479993 మరియు 7995085301)పరీక్షలకు అహాజరు అయ్యే వారికి 31 వ తేదీ రాత్రి కి బస్ చేయటానికి 10 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా రాజమహేంద్రవరం అర్బన్ ఎస్.పి.షిమోషీ భాజపై మాట్లాడుతూ పరీక్షలకు బందోబస్తు ఏర్పాట్లు అన్ని చేశామని అన్నారు.అవసరమైన చోట్ల సి.సి.కెమెరాలు ఏర్పాటు చేయటం జరిగిందిని అన్నారు.రాజమహేంద్రవరం సబ్-కలెక్టర్ డాక్టర్ వి.మహేష్ కుమార్ మాట్లాడుతూ మండలంలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆన్నారు.కార్యక్రమంలో అదనపు కమీషనర్ ఎన్.వి.వి.సత్యనారాయణ,మేనేజర్ శ్రీనివాసరావు, రూటు అధికారులు తదితరులు పాల్గొన్నారు.